ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 321 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 27 ఫిబ్రవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

చర్చించిన కీలక అంశాలివే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 (ప్రభాత ఉదయం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపడుతున్న పలు ప్రాజెక్టులకు కేంద్రం సాయాన్ని కోరారు. ఈ సందర్భంగా విభజన చట్టంలోని పెండింగ్ సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపుల అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన ట్లు తెలిసింది. రాష్ట్రానికి అన్నివిధాలుగా చేయూత అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇక టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని మోదీతో చర్చించారు. ప్రమాదానికి గల కారణాలు, చేపట్టిన సహాయక చర్యలను వివరించారు.

కీలక అంశాలపై చర్చ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్, డిజీపీ కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. సుమారు గంటకుపైగా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులపై చర్చించారు. మూసీ నది సుందీకరణ, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు పనులతో పాటు కేంద్ర నిధులపై చర్చించారు. ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బృందం రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై పలువురు కేంద్రమంత్రులను కలిసే అవకాశం ఉంది.

మెట్రో ఫేజ్-IIకు అనుమతి ఇవ్వండిహ్ా

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-IIకు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-II కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని వివరించారు. ఈ

..మిగతా 2లో

ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

మొత్తం 18,180 మందికి రూ. 6వేల చొప్పున జమ

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే

..మిగతా 2లో

సొరంగంలో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి

నిపుణులు అదేపనిలో ఉన్నారన్న ఉత్తమ్

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రభాత ఉదయం): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొరంగమార్గంలో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు .. రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాద స్థలికి చేరుకునేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు వివరించారు. దేశ సరిహద్దుల్లో టన్నెల్స్ నిర్మించే నిపుణులు, ఎక్కడ టన్నెల్ ప్రమాదం జరిగినా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటు న్నామని తెలిపారు. 'సహాయక చర్యలు మరింత వేగవంతం చేస్తున్నాం. గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి దెబ్బతిన్న టీబీఎంను వేరు చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పూడికలోకి వెళ్లాలని నిర్ణయించాం. మట్టి, నీరుతో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించాలని

..మిగతా 2లో

రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీకి వెళ్లినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదు: కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీ టూర్‌కు వెళ్లిన తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 8 మంది కార్మికులు చిక్కుకుంటే.. ఎన్నికల ప్రచారంలో మునిగి తేలావని మండిపడ్డారు. మూడు నెలలుగా జీతాల్లేక అల్లాడుతున్నామని కార్మికులు వాపోతుంటే ఎన్నికల ప్రచారం ముగించుకుని నిమ్మలంగా మళ్లీ హస్తిన బాటపట్టావని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు ఒక్కడుగు ముందుకు.. వందడుగులు వెనక్కి అన్నట్లుగా ఉందని కేటీఆర్ విమర్శించారు. అక్కడ ఆక్సిజన్ లేదు.. కన్వేయర్ బెల్టు తెగిపోయిందని తెలిపారు. 96 గంటలు దాటినా ఒక్కడుగూ ముందుకు పడటం లేదని తెలిపారు. కాళేశ్వరం పర్రెల మీద శ్రీశైలం అగ్నిప్రమాదం మీద కారు కూతలు కూసి, విషపు రాతలు రాసిన మేధావుల నోళ్లు ఎస్ఎల్‌బీసీ విషయంలో

..మిగతా 2లో

వేములవాడలో శివరాత్రి సందడి

భారీగా తరలివచ్చిన భక్తజనం

స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన బండి

రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్



వేములవాడ, ఫిబ్రవరి 26 (ప్రభాత ఉదయం): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి

..మిగతా 2లో

గరళకంఠుడి కృప అందరిపై ఉండాలి

రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రభాత ఉదయం): రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మహా శివరాత్రి శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలు ఉండాలని ప్రార్థించారు. పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని కేసీఆర్ అన్నారు. దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయని అన్నారు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు.

నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రభాత ఉదయం): తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం విరీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని వివరించారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది

..మిగతా 2లో

వేములవాడలో శివరాత్రి సందడి

మొదటి పేజీ తరువాయి...

పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాల్రు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

సొరంగంలో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి

మొదటి పేజీ తరువాయి...

నిర్ణయించాం. ప్రకృతి విపత్తునను రాజకీయం చేసి లబ్ధిపొందాలనుకునే వారి గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. దేశ.. విదేశాల్లో ఉన్న టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ముందుకెళ్తున్నాం. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని కాపాడటమే మా లక్ష్యం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

మొదటి పేజీ తరువాయి...

ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు.రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్‌ఆర్‌ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు.

ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టవిటీ) సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని సీఎం కోరారు.

సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని సీఎం చెప్పారు. ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

బీఆర్ఎస్ సెటైర్లు:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ పై బీఆర్ఎస్ స్పందించింది. గ్రాడ్యుయేట్, టీచర్ %మీజ% ఎన్నికల ఓటింగ్ కు ఒక రోజు ముందు ప్రధానిని ముఖ్యమంత్రి కలవడం లో మర్మం ఏమిటి? అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

"కాంగ్రెస్ ముఖ్యమంత్రి మేము గెలిచిన – ఓడినా మాకు ఏమి ఫరక్ పడదు అనడంలో మతలబు ఏమిటి? ఆ ఇద్దరి కళ్ళల్లో ఆనందం ఏమిటో? మోడీ అపాయింట్మెంట్ ఇంత సులువుగా దొరకడం ఏమిటో రాహుల్ అపాయింట్మెంట్ దొరకకపోవడం ఏమిటో? రేవంత్ నడుపుతున్నది కాంగ్రెస్–బీజేపీ సంకీర్ణ సర్కార్. వీరికి తెలంగాణ ప్రయోజనాలు పట్టవు!" అంటూ విమర్శలు చేసింది.

దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం

జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
ఉజ్జయినిలో సిఎం మోహన్ యాదవ్ దంపతుల పూజలు
గోరఖ్‌పూర్‌లో యోగి ఆదిత్యానాథ్ ప్రత్యేక పూజలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం): దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

వారణాసి, ఉజ్జయిని, సోమ్‌నాథ్ వంటి ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరక్‌పూర్‌లో సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేశారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దంపతులు ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో ఇవాళ తెల్లవారుజామున భస్మహారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్‌లోని ధాకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గుజారాత్ లోని సోమ్‌నాథ్ ఆలయంలో వేకువజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. రామేశ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సముద్రస్నానాలు ఆచరించి శివుడి దర్శనం చేసుకున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న శివాలయాల్లో వేకువ జామునుంచే భక్తుల రద్దీ పెరిగింది. శ్రీకాళహస్తిలోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో ఆలయ దర్శనం కోసం వస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెల్లవారుజామున హనుమకొండ లోని వెయ్యి స్తంభాల గుడిలో పూజలు నిర్వహించారు. గ్వాలియర్‌లో ఉన్న అచలేశ్వర్ ఆలయంలో కూడా భక్తులు పెద్దగా ఎత్తున దర్శనాలు చేసుకున్నారు. ఏపీలోని శ్రీశైలంలో కూడా భారీగా పూజలు నిర్వహించారు.

నేడు కిస్మత్‌పూర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

బండ్లగూడ, ఫిబ్రవరి 26(ప్రభాత ఉదయం) కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజు తెలిపారు. సెక్షన్ పరిధిలో రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్ 1,2, పూజా విల్లాస్, రాక్ చర్చ్, కీర్తి విల్లాస్, కిస్మత్ పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కిస్మత్పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, శివ సాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మైత్రి కాలనీ, వినాయక నగర్, మారుతి కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విల్లాస్, ఓ ఎన్ ఎక్స్ విల్లాస్, గృహ శిల్పి, గిరి దారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్, బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు ఆరే మైసమ్మ ప్రధాన రహదారి, కాళికా నగర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 1,5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రి నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, షిరిడి సాయి బాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్, భారతి నగర్ ప్రాంతాలలో విద్యుత్ పనుల నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరాను అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి...

సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు. త్రిపాఠి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా, 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1,100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు.విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు.వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని తెలిపారు. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని, ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

మొదటి పేజీ తరువాయి...

ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్లినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

మాత్రం నోరెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్తిన యాత్రలు మాని.. ఆ కార్మికుల గోడు వినాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఆ సొరంగంలో చిక్కుకున్న కార్మికుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. అక్కడ చిక్కుకున్నవి సాధారణ ప్రాణాలు కాదు .. ఈ జాతి సంపద అని స్పష్టం చేశారు.

స్టాలిన్‌కు కేటీఆర్ మద్దతు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం): నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరుగుతుందన్న వ్యాఖ్యలకు మద్దతిచ్చారు. దేశానికి అత్యవసరమైనప్పుడు కుటుంబ్ర నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించడం తగదని అన్నారు. దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్రను పరిగణనలోకి తీసుకోకుండా నియోజకవర్గాల పునర్విభజన చేయడం ప్రజాస్వామ్య, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిజంగానే నియోజకవర్గాల పునర్విభన చేయాలని భావిస్తే.. అది దేశానికి అందించే ఆర్థిక సహకారం వాటా ఆధారంగా ఉండాలని ప్రతిపాదించారు. దేశ నిర్మాణానికి తెలంగాణతో సహా దక్షిణాది రాష్ట్రాలు చేస్తున్న కృషిని ఎవరూ విస్మరించలేరని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.8 శాతం మాత్రమే ఉందని.. కానీ దేశ జీడీపీలో మాత్రం 5.2 శాతం కంటే ఎక్కువ వాటా అందిస్తోందని పేర్కొన్నారు.

తెలుగుప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీశ్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం): తెలుగు ప్రజలందరికీ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా సిద్దిపేట శ్రీ ఉమా పార్థివ కోటిలింగాల దేవాలయంలో స్వామి వారిని బుధవారం ఉదయం హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. స్వామి వారి దయతో కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతంలో కాళేశ్వరం జలాలు పరవళ్లు తొక్కుతున్నాయని అన్నారు. ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి అని కేటీఆర్ అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

నేపాల్‌కు చెందిన ప్రజా ప్రతినిధులకు రాజేంద్రనగర్‌లో 10 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం

శిక్షణలో పాల్గొన్న నేపాల్ ప్రజా ప్రతినిదులు

నేపాల్ ప్రజా ప్రతినిదులు

బుద్వేల్, ఫిబ్రవరి26(ప్రభాత ఉదయం) : నేపాల్‌కు చెందిన పంచాయతీరాజ్ సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులకు 10 రోజుల పాటు పట్టణాభివృద్ధిపై రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్ డీ పీఆర్) లో నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి మును మహావర్ వర్చువల్ విధానంలో ప్రారంభించి ప్రసంగించారు. ప్రత్యేక సంబం దాలకు పునాదిగా నిలిచిన భారతదేశం – నేపాల్ శాంతి, స్నేహ ఒప్పందం. బంగ్లాదేశ్ భూటాన్, భారతదేశం, నేపాల్(బీ బీబీఐఎన్) ఒప్పందం, సౌత్ ఆసియన్ అసోసియేషన్ ఫర్ రీజినల్ రో అపరేషన్ వంటి బహుళ పార్శ్వ వేదికల ద్వారా రెండు దేశాలు నిరంతరం ముందుకు సాగుతున్నాయి. భారత విదేశాంగ మంత్రిత్వశాఖ సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మును మహావర్ వర్చువల్ గా మాట్లాడుతూ, భారతదేశం. నేపాల్ దేశాల మధ్య బలమైన భాగస్వామ్యం ఉందని నొక్కి చెప్పారు. రెండు దేశాలు కలసి అభివృద్ధి లో బాగస్వామ్యం వహిస్తున్నాయన్నారు. మానవ వనరుల అభివృద్ధిలో సామార్థ్య నిర్మాణం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఎన్ఐఆర్డీపీఆర్ లోని సెంటర్ ఫర్ పంచాయతీరాజ్, వికేం ద్రీకృత ప్రణాళిక, సామాజిక సేవా విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ మాట్లాడుతూ, అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించిన ఎన్ఐర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. వ్యవసాయం, ఉద్యాన వనం. మురుగునీటి, పట్టణ వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ, పర్యాటకం గురించి శిక్షణలో వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఐఆర్డీపీఆర్ రిజిస్ట్రార్ మనోజ్ కుమార్, ఆధ్యాపకులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో నేపాల్ లోని ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులు. మేయర్లు, చైర్ పర్సన్ లు, సీనియర్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పుచ్చకాయలపై శివుని చిత్రాలు గీసిన రాజేంద్రనగర్‌కు చెందిన కె. రామ కృష్ణ రాజు

లక్ష్మీ గూడలో శివరాత్రి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని సన్మాణిస్తున్న బీజేపీ సీనియర్ నాయకులు అడికె మారప్ప

రాజేంద్రనగర్‌లోని హరిహర క్షేత్రం

రాజేంద్రనగర్ సర్కిల్‌లో భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు

రాంబాగ్ చిన్న అనంతగిరి శివాలయంలో స్వామీ వారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు

బుద్వేల్, ఫిబ్రవరి 26(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో బుధవారం మహా శివరాత్రి పర్వదిన వేడుకలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. రాంబాగ్ శ్రీ చిన్న అనంతగిరి శివాలయం, అత్తాపూర్ శివాలయం, బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామీ దేవాలయం, రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం, బవానీకాలనీ ఉమా రామలింగేశ్వర స్వామీ దేవాలయం, ప్రేమావతిపేట్ శ్రీ శివాంజనేయ స్వామీ దేవాలయం, ప్రగతి కాలనీ శ్రీ పంచాయతన శక్తి పీఠం , పద్మశాలిపురం శ్రీ కేదారేశ్వర స్వామీ దేవాలయంతో పాటు సర్కిల్ పరిధిలో ఉన్న వివిధ శివాలయాలలో మహ శివరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయాల వద్దకు వచ్చి స్వామీ వారిని దర్శించుకున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో వివిధ ప్రాంతాలలో జరిగిన శివరాత్రి వేడుకలలో కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, పి.అర్చన జయప్రకాష్ లు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్, రాజేం ద్రనగర్ ఇన్స్ పెక్టర్ లు నాగేశ్వర్ రావు, , క్యాస్ట్రో లతో పాటు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ రాజేందర్ గౌడ్ లు పూజలలో పాల్గొన్నారు. అదే సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేశారు.

ప్రగతి కాలనీలోని శ్రీ పంచాయతన శక్తీ పీఠంలో కొలువు తీరిన శ్రీ శివ సుందరేశ్వరుడు

చిన్న అనంతగిరి శివాలయంలో జరిగిన మహా శివరాత్రి వేడుకలలో పాల్గొన్న భక్తులు

ఓం నమశివాయ నామ స్మరణతో మార్మోగిన పుర వీధులు

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఓం నమశివాయ నామ స్మరణతో పురవీధులన్ని మార్మోగాయి. దేవాలయాల పరిసరాలు శివ భజనలతో కళకలలాడాయి. ఉపవాసం ఉన్న భక్తులందరు ఎక్కువ సమయం దేవాలయాల వద్ద గడిపారు. దేవాలయాల వద్ద రాత్రి జాగరణ చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ప్రగతి కాలనీ వం చాయతన శక్తీ పీఠం లో రమాకాంతశర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో అనంతాచార్యుల ఆధ్వర్యంలో పూజలు జరుగగా, బీజేపీ నాయకులు వై. శ్రీధర్ తో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు.

చిన్న అనంతగిరి శివాలయంలో స్వామివారిని దర్శించుకున్న వేలాది మది భక్తులు

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాంబాగ్ చిన్న అనంతగిరి శివాలయంలో వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ ప్రణవభక్త సమాజం అధ్యక్షుడు మొండ్ర నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, ఉపాధ్యక్షుడు బర్ల మల్లారెడ్డి, సనివెల్లి క్రిష్ణ, కోశాధికారి ఎస్బీ హరినాథ్, కార్యదర్శి కొండమీది హరినాథ్. ముఖ్య సలహదారులు నారగూడెం మల్లారెడ్డి, మోంద్ర కొమురయ్య, మ్యాడం మధుసూదన్, ప్రచార కార్యదర్శులు షాబాద విజయకుమార్, మొంద్ర ఐలయ్య, కార్యవర్గ సభ్యులు ఎస్.జయానందరెడ్డి, ఎం.బాలు, శ్రీకాంత్. పెంటల సుధాకర్ రెడ్డి, మ్యాడం రాము. సోమారం సురేశ్ ఎల్.వెంకటేశ్, షాబాద అనంద్. రావుల గండయ్య, రావుల జగన్. ఎం.రాజు, కె.ప్రసాద్, ఇ.సహదేవరెడ్డి, ఎస్.రమేశ్. బి.దయాకర్. గురుప్రీత్ సింగ్ లు ఏర్పాట్లు చేశారు. శ్రీ దివ్యజ్యోతి జాగృతి సంస్థాన్ వారిచే భక్తి ప్రవచనాలు ప్రవచింపచేశారు. ఆర్ట్ ఆఫ్ లీవింగ్ కు చెందిన రవిశంకర్ గురుజీ సంస్థ సభ్యులతో సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 12:30 గంటలకు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం కోసం భక్తులు జాగరణతో వేచి ఉన్నారు. గురువారం ఉమా మహేశ్వర స్వామీ వార్లకు పుష్పాలంకరణ కార్యక్రమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

గ్రేటర్ కైలాసగిరి

చిన్న అనంతగిరి స్వర్ణోత్సవాలకు పోటెత్తిన భక్తజనం
రుద్రాభిషేకంతో ప్రారంభమైన శివరాత్రి పూజలు.
తెల్లవారుజాము నుంచే బారులు తీరిన భక్తులు
ఉమామహేశ్వరున్ని దర్శించుకున్న 70వేల మంది భక్తజనం
భక్తజన తాకిడికి అనుగుణంగా ఏర్పాటు చేసిన ప్రణవ భక్త సమాజం
బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

చిన్న అనంతగిరి శివాలయంలో శివుడికి అభిషేకం చేస్తున్న ప్రణవ భక్త సమాజం ప్రతినిధులు

శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఏసీపీ శ్రీనివాస్

స్వామి వారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26(ప్రభాత ఉదయం)గ్రేటర్ కైలాసగిరిగా భక్తులను ఆకట్టుకుంటున్న రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పరిధిలోని చిన్న అనంతగిరిలో ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో 50వ సంవత్సరం మహాశివరాత్రి స్వర్ణోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహాశివరాత్రి పర్వదినం కావడంతో బుధవారం భక్త జనం పోటెత్తింది. శ్రీ ఉమామహేశ్వర లింగానికి, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కాశీ లింగాలకు అభిషేక పూజలు చేయడానికి తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. ఓం నమశ్శివాయ, హర హర మహాదేవ అంటూ వేడుకున్న భక్తుల నినాదాలు నిన్నంటాయి. తెల్లవారుజామున మూడు గంటలకు రుద్రాభిషేకం తో ఉమామహేశ్వర లింగానికి అభిషేక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు మధ్యాహ్నం వరకు స్వయంగా అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులే నేరుగా వెళ్లి స్వామివారిని అభిషేకించి, దర్శించుకునే భాగ్యం కేవలం చిన్నఅనంతగిరి శివాలయానికే ప్రత్యేకం. దాదాపుగా ఉదయం నుండి సాయంత్రం వరకు 60 నుండి 70 వేల మంది భక్తులు తరలివచ్చినట్లు ప్రణవభక్త సమాజం ప్రతినిధి బృందం వెల్లడించింది. ఉమామహేశ్వరుని రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్, రాజేంద్రనగర్ సిఐ కస్ట్రో, అత్తాపూర్ సిఐ,రాజేంద్రనగర్ బిజెపి ఇంచార్జ్ తొకల శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. శ్రీ ప్రణవ భక్త సమాజము అధ్యక్షులు మోంద్ర నర్సింహా , ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్ , ఉపాధ్యక్షులు సనివెల్లి కృష్ణ , బర్ల మల్లారెడ్డి , కోశాధికారి ఎస్. బీ.హరినాథ్ , కార్యదర్శి కొండమీది హరినాథ్ , ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి , మోంద్ర కొమురయ్య , ప్రచార కార్యదర్శులు సాబాద విజయ్ కుమార్, మోంద్ర ఐలయ్య, కార్యవర్గ సభ్యులు ఎస్. జయానంద్ రెడ్డి, ఎం. బాలు, శ్రీకాంత్, పెంటల సుధాకర్ రెడ్డి,మ్యాడం రాము, సోమారం సురేష్ , ఎల్ వెంకటేష్, సాబాధ ఆనంద్,రావుల గండయ్య, రావుల జగన్, ఏం రాజు, కే. ప్రసాద్, ఇ. సహదేవ రెడ్డి, ఎస్. రమేష్, బీ. దయాకర్, గురుప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సనాతన సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

బాబుల్ రెడ్డి నగర్‌లో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోనిబాబుల్ రెడ్డి నగర్‌లో స్థానికంగా ఉన్న దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు శివనామస్మరణతో దద్దరిల్లింది. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఉమ్మడి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శివాలయంలో ఉదయం 5 గంటల నుంచి వేద పండితులచే రుద్రాభిషేకం అభిషేకాలు అర్చనలు మహోన్నతంగా జరిగాయి. సనాతన సేవా సమితి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని చేతులమీదుగా పండ్ల పంపిణీ చేశారు. పరిసర ప్రాంతాల ప్రాంతాల కాలనీకి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం ఆవరణలో పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రస్ మైనారిటీ విభాగం నాయకులు

మత సామరస్యాన్ని చాటుకున్న కాంగ్రెస్ మైనారిటీ విభాగం నాయకులు

బుద్వేల్, ఫిబ్రవరి26(ప్రభాత ఉదయం): మహా శివరాత్రి పర్వదినం రోజున రాజేంద్రనగర్ లో కాంగ్రెస్ మైనారిటీ విభాగం నాయకులు మత సామరస్యాన్ని చాటి చెప్పారు. ఉపవాసం ఉన్న హిందు సోదరులకు శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం హరి హర క్షేత్రం ఆవరణలో పండ్లు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ విభాగం నాయకులు నయీం, మహ్మద్ గౌస్ అలీ, మహ్మద్ ఉమర్, మహ్మద్ అన్వర్, అప్రోజ్, అమిత్ అయాన్ లు పాల్గొన్నారు. వారితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వర్రి లలిత్, శ్రీకాంత్, రాజు, రవి, రాజు, శిరీష్, మనోహర్, సందీప్, నిఖిల్, దుర్గ, వంశీ, నవజ్యోతి యూత్ క్లబ్ నాయకులు కనకమామిడి ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

పరమశివుడి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,ఫిబ్రవరి 26(ప్రభాత ఉదయం) పరమ శివుడి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.బుధవారం మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని లక్ష్మీగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అడికే మారయ్య,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్,కోశాధికారి అడికె జనార్ధన్,దేవాలయ కమిటీ సభ్యులు అడికే సురేష్,అడికే కృష్ణ,గొరిగే శ్రీనివాస్,యెగ్గే శ్రీకాంత్,నవీన్ కుమార్,పద్మానంద్,ప్రభాకర్,దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి భారతదేశ ఆధ్యాత్మికలో ఎంతో ముఖ్యమైనది

మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,ఫిబ్రవరి 26(ప్రభాత ఉదయం) ఆ మహాశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మహా శివరాత్రి పర్వదినాన్ని పుర్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ మల్లన్న దేవాలయంలోని శివాలయం,గగన్ పహాడ్ శ్రీ పటిక లింగం శివాలయం స్వామి వారి ప్రత్యేక పూజ,అభిషేకం కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా కిషన్ రెడ్డితో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలందరికీ మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.మహాశివరాత్రి అనేది భారతదేశ ఆధ్యాత్మికలో ఎంతో ముఖ్యమైనదని, మహాశివరాత్రి శివపార్వతుల వివాహం జరిగిన రోజు అని,శివుడు తాండవం చేసే రోజు ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహాశివరాత్రి ఎంత ప్రాముఖ్యమైనదన్నారు. మహాశివరాత్రిని శివుని పెళ్లిరోజుగా భావిస్తారని,ఈరోజు శివుడు తన శత్రులందరినీ జయించిన రోజుగా భక్తులు భావిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్లోని ముఖ్య నాయకులు,కార్యకర్తలు,దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తకోటలో శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

శ్రీకోటిలింగేశ్వరదత్త ఆలయంలో పోటెత్తిన భక్తులు

శ్రీ కోటిలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి

కొత్తకోట, ఫిబ్రవరి 26(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని కానాయపల్లి లో గల శ్రీ కోటి లింగేశ్వర దత్త స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుండే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో శ్రీకోటిలింగేశ్వరస్వామివారిని దర్శించుకొని అభిషేకాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు . అలాగే ధ్యానమందిరంలో ప్రతిష్టించిన పాదరస సహిత నవరత్నాలంకృత స్వర్ణ కవచ పంచలోహ శివలింగానికి అభిషేకం చేసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘరెడ్డి శ్రీ కోటిలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఆలయకమిటి ప్రతినిధులు ఎమ్మెల్యే మీగారెడ్డికి శాలువాతో సత్కరించి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యుత్ సబ్స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న అన్నదాతలు

నీళ్లు ఉన్నా కరెంటు సరఫరా లేకపోవడంతో ఆందోళనలో రైతులు

వేసుకున్న పంటలు ఎండిపోతాయని ఆందోళన చెందుతున్న రైతన్నలు

విద్యుత్ సబ్ స్టేషన్ ముందు అన్నదాతల ఆందోళనలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి26(ప్రభాత ఉదయం)వ్యవసాయానికి అందించే విద్యుత్ సరఫరాను నిలిపివేయడం నిరసిస్తూ బుధవారం ధరూర్ మండలంలోని అల్వాల్ పాడు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు అన్నదాతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...ర్యాలంపాడు ఎడుమ కాలువల సాగు నీరందిస్తే విద్యుత్ అధికారులు వ్యవసాయానికి కరెంట్ సరఫరా నిలిపి చేస్తున్నారని,, దీంతో కాలువల మీద ఆదారపడి సాగు చేస్తున్న పొలాలకు నీరందక పంటలు ఎండిపోయే అవకాశం ఉందని ఆరోపించారు. యాసంగి పంటలపై ఈ కరెంట్ తిప్పలేమిటని వారు ప్రశ్నించారు. కాలువలకు నీరు వదిలితే.. కరెంట్ తీస్తారా అంటూ మండిపడ్డారు. అధికారులు కరెంట్ కోతలు విధించడంతో.. బోరు మోటార్లకు కరెంటు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతాంగా ఆవేధన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి విద్యుత్ అధికారులకు పోన్ చేసి కరెంటు కోతలు విధించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాగ ధరూర్ మండలం ర్యాలంపాడు రిజర్వాయర్ ఎడమ కాలువ ద్వారా మార్లబీడు, కోతుల గిద్ద, రంగాపురం, మైలగడ్డ మీదుగా కొండాపురం, వెంకటాపురం గ్రామాలకు వారబంధీ ద్వారా సాగునీరందిస్తున్నారు. యాసంగీ సీజన్ లో వారబంధీ ద్వారా కాలువకు సాగునీరు విడుదల చేయడంతో ఆయా గ్రామాల రైతులు కాలువలకు విద్యుత్ మోటార్లు వేసుకుని సాగు చేస్తున్న నేపథ్యంలో చివరి గ్రామాల భూములకు నీరందకపోవడంతోనే అధికారులు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలుస్తోంది.



జిల్లా అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీలతను ఆలయ కమిటీ ప్రతినిధులు

శ్రీ కోటిలింగేశ్వర స్వామివారిని దర్శించుకొన్న

జిల్లా అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్

కొత్తకోట , ఫిబ్రవరి 26(ప్రభాత ఉదయం) మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో గల శ్రీకోటిలింగేశ్వరస్వామి వారిని వనపర్తి జిల్లా అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీలత బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఆలయకమిటి ఆమెను శాలువాతో సన్మానం చేశారు.

వైభవంగా శివరాత్రి వేడుకలు

శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి26 (ప్రభాత ఉదయం) మహా శివరాత్రి వేడుకలు బుధవారం గద్వాల నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో ఘనంగా జరిగాయి. పరమశివునికి అభిషేకాలు, అర్చనలు, శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదిదేవునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొనడానికి పెద్ద ఎత్తున భక్తులు ఆలయాల వద్ద బారులుతీరా రు. గద్వాల నియోజకవర్గంలోని గద్వాలలోని నదీఅగ్రహారంలోని శివాలయం, నల్ల కుంట శివాలయం, సుంకులమ్మమెట్టు శివాలయం, రెవెన్యూ కాలనీలో శ్రీభీమలింగేశ్వర ఆలయం, తెలుగుపేటలోని శివాలయం రాంనగర్ రామాలయం, ఆంజనేయ స్వామి, కేటిదొడ్డి, కుచినెర్ల, శివాలయాలు,పలు దేవాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయా ల్లో ఉదయం అభిషేకాలు, అర్చనలు జరుగగా మధ్యా హ్నం స్వామి వారి కల్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. పలు ఆలయాల్లో జరిగిన శివపార్వతుల కల్యాణమహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకల్లో భక్తులు, ప్రజాప్రతినిధిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శివాలయంలో భక్తులు

షాదాన్ కళాశాల విద్యార్థులకు ప్లేస్ మెంట్ డ్రైవ్

ప్రారంభించిన ప్రిన్సిపల్ డాక్టర్ అతీఖ్ ఉర్ రహమాన్

గండిపేట్,ఫిబ్రవరి 26(ప్రభాత ఉదయం) విద్యార్థుల భవిష్యత్తు కోసం షాదాన్ కళాశాల విద్యార్థుల కోసం ప్లేస్ మెంట్ డ్రైవ్ ను నిర్వహించడం సంతోషంగా ఉందని షాదాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మ న్ డాక్టర్ షాఆలం రసూల్ ఖాన్ అన్నారు. గండిపేట్ మండల పరిధిలోని పీరంచెరువులోని షాదన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మెగా ప్లేస్మెంట్ డ్రైవ్, ఇంటర్న్ షిప్ విదేశాలలో ఉన్నత విద్య ఫెయిర్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 16 కంపెనీలు,11 విదేశాలలో ఉన్నత విద్యావకాశాలు అందించే విద్యార్థులకు అవకాశం కల్పించారు.షాదన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ షా ఆలం రసూల్ ఖాన్ నిర్వాహకులను అభినందించారు. ప్లేస్మెంట్ డ్రై వ్ ను సద్వినియోగం చేసుకోవాలని పాల్గొనే వారిని ప్రోత్సహించారు.విలువైన కెరీర్ అవకాశాలను అందించడంలో దాని ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతీఖ్ ఉర్ రహమాన్ ప్రారంభించి,వారి కృషిని,అంకితభావాన్ని అభినందిస్తూ డ్రైవ్లో ఎంపికైన విద్యార్థులందరినీ అభినందించారు.కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ మునీమ్ పాల్గొనే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ...ఎప్ప టికప్పుడు మారుతున్న జాబ్ మార్కెట్లో సాంకేతిక పురోగతికి అనుగుణంగా వారి నైపుణ్యాలను పెంపొందించుకోవడం,ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.డాక్టర్ ఎస్కే సైదులు,ఈవెంట్ కన్వీనర్,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సైదులు,ఈవెంట్ కోసం 1000 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.వివిధ కళాశాలల నుండి దాదాపు 400 మంది విద్యార్థులు బహుళజాతి కంపెనీల స్థానాలను పొందారు.డాక్టర్ ఇలియాస్,కో-కన్వీనర్,డీన్ ఆఫ్ అకడమిక్స్ అండ్ హెచ్ఓడీ,ఈసీఈ పాల్గొనే వారు తమ కెరీర్లో ప్లేస్మెంట్లు ఒక మెట్టుగా పరిగణించాలని కోరారు.డాక్టర్ కోరని రవీందర్ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అండ్ నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ...విద్యార్థులు నైపుణ్యాలను నిరంతరం అప్ గ్రేడ్ చేస్తూ జీవితాంతం నేర్చుకునే వారుగా వారిని ప్రోత్సహించారు. సీఎస్ఈ కో-కన్వీనర్,హెచ్ఓడీ డాక్టర్ జి.శ్రీధర్,విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై మాత్రమే దృష్టి పెట్టకుండా,వారి వృత్తిపరమైన యాణాలలో ప్రత్యేకించబడే ఇతర నైపుణ్యాలను కూడా మెరుగుపరచుకోవాలని సూచించారు.డాక్టర్ అమైరుల్లా ఖాన్ లోధి,డీన్ ఆర్ అండ్ డీ విద్యార్థులను వ్యాపారవేత్తలుగా,ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగాలు ఇచ్చే వారిగా మారాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఇతర ముఖ్య నిర్వాహకులు డాక్టర్ ఇంతియాజ్,డాక్టర్ రవి కుమార్,డాక్టర్ షకీర్ బాషా,కాషిఫ్ ఇక్బా ల్,ప్రొఫెసర్ సంపత్ కుమార్,ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు,కే.మానస,విద్యార్థి వాలంటీర్లందరూ తదితరులు పాల్గొన్నారు.

ఆ ఎమ్మెల్యే అటా.... ఇటా?

గద్వాల ఎమ్మెల్యే తీరుపై సోషల్ మీడియాలో నెటిజన్ల ఫైర్

నాపై దుష్ప్రచారాలు చేస్తున్నారు

తాను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే: ఎఫ్ఐఆర్ కాపీలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల స్టేట్మెంట్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి26(ప్రభాత ఉదయం)ఆ ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడంటూ... బీఆర్ఎస్ పార్టీ నా లేక అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడా అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. తాను ఏ పార్టీ మారలేదని కొంతమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ ఫ్లెక్సీల్లో నా అనుమతి లేకుండా నా ఫొటోలు వేసి, నా పై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫిబ్రవరి 11న గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలలో గద్వాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలిచానని, అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు నా వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసేలా నా అనుమతి లేకుండా ఆ పార్టీ ఫ్లెక్సీల్లో నా ఫొటోలు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గద్వాల టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిబ్రవరి 11న గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎఫ్,ఐ.ఆర్ కాపీ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ కావడం విశేషం. గద్వాల ఎమ్మెల్యే బండ్ల బీఆర్ఎస్ పార్టీ నా లేక కాంగ్రెస్ పార్టీ నా అంటూ? ఇప్పుడు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన కొంతకాలానికి రాష్ట్రంలోని పలువురు ఎమ్మెల్యేలతో పాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సైతం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న విషయం అందరికి తెలిసిందే. ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనార్హత వేటుపడే ప్రమాదం ఉందని ప్రచారం జరుగుతుండడంతో గద్వాల ఎమ్మెల్యే బండ్ల తాను పార్టీ మారలేదు అని.. ఇంకా బీఆర్ఎస్ లో ఉన్నాను అని, కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు తమ ఫొటోలను ఉపయోగించి ఫ్లెక్సీలు వేశారని.. అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గద్వాల టౌన్ పోలీసులకు ఎమ్మెల్యే బండ్ల పోలీసులకు ఫిర్యాదు చేయడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీలో కొనసాగుతున్న ఎమ్మెల్యే బండ్ల స్వయంగా అధికార పార్టీ నేతలపై కేసు పెట్టడం ఏమిటని కాంగ్రెస్ పార్టీ మరో వర్గం నేతలు మండిపడుతున్నారు. ఇది ఇలా ఉండగా.. బీఆర్ఎస్ అధిష్టానం సైతం గద్వాల ఎమ్మెల్యే బండ్ల తీరుపై మండిపడుతున్నారు. "బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన బండ్ల..సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి నాకు తెలియకుండా.. నా ఫొటోలు వాడి ఫ్లెక్సీలలో వేశారని వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడం హాస్యస్పదంగా ఉందన్నడం హాస్యస్పదంగా ఉందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హత వేటుపడుతుందని భయంతోనే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కొత్త నాటకానికి తెరలేపారని బీఆర్ఎస్ అధిష్టానం ఆరోపించారు. గద్వాల ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీ మారలేదని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ మారారని, ఇప్పటికైన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేయాలని గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ విసిరారు. కాగా గద్వాల ఎమ్మెల్యే ఫిర్యాదు పై గద్వాల పోలీసులను వివరణ కోరగా శాంతి భద్రతల దృష్ట్యా తాము వివరాలు బయటకు చెప్పలేము అని పేర్కొన్నడం విశేషం.

ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ని జాతీయ కండువాతో స్వాగతిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



BANDLA KRISHNA MOHAN REDDY
M.L.A.
79 - Gadwal Assembly Constituency,
Jogulamba Gadwal District
Telangana State

Mobile No - 91 - 9440 268 615
E-mail : bkrm79gadwal@gmail.com

Date: [11.02.2025]

To
The Station House Officer,
Gadwal Town Police Station,
Jogulamba Gadwal, Telangana.

Subject: Complaint Regarding Unauthorized Use of My Picture on Congress Party Flexes.

Respected Sir,

I hope this letter finds you well. I am B. Krishna Mohan Reddy, the duly elected Member of the Legislative Assembly (MLA) of the Gadwal Constituency, currently representing the BRS Party (Bharat Rashtra Samithi). I am writing to bring to your attention a matter that concerns the unauthorized and wrongful use of my image on flexes that are being displayed in public spaces in Gadwal town.

It has come to my notice that certain individuals have intentionally placed pictures of mine on flexes associated with the Congress Party, despite the fact that I was the election under the banner of the BRS Party. This act is not only misleading but also an attempt to confuse and mislead the public regarding my current political affiliation. As you are aware, I have been a member of the BRS Party since my election, and I request that immediate action be taken to investigate and stop such misleading representations. These actions are intended to cause confusion and disrupt the harmony within the constituency, which is not in the best interest of the public. This acts are damaging my personal reputation as well as their statements likely to cause cheating of my Constituency people.

Further I submit that these acts promoting enemity between two groups in my constituency.

I kindly request your immediate intervention in the matter, including the removal of the flexes and any further action necessary to prevent such incidents from occurring. I also urge you to investigate the individuals behind this act and take appropriate legal action if found guilty.

Thank you for your attention to this matter. I trust that you will take swift and appropriate action in accordance with the law.

Yours sincerely,

Received on 11-02-2025 at 21:15hrs
As you are conversant of the matter, registering a case u/s 323(3), 192-, 318(3), 318(4) BNS and take up investigation.

(B. Krishna Mohan Reddy)
MLA, Gadwal Constituency
BRS Party
(9492966611)

గద్వాల పోలీస్ స్టేషన్లో నా ఫోటో కాంగ్రెస్ వాళ్లు ఫ్లెక్సీలో వాడుకుంటున్నారని ఫిర్యాదు



BANDLA KRISHNA MOHAN REDDY
M.L.A.
79 - Gadwal Assembly Constituency,
Jogulamba Gadwal District
Telangana State

Mobile No - 91 - 9440 268 615
E-mail : bkrm79gadwal@gmail.com

Date: [11.02.2025]

To
The Station House Officer,
Gadwal Town Police Station,
Jogulamba Gadwal, Telangana.

Subject: Complaint Regarding Unauthorized Use of My Picture on Congress Party Flexes.

Respected Sir,

I hope this letter finds you well. I am B. Krishna Mohan Reddy, the duly elected Member of the Legislative Assembly (MLA) of the Gadwal Constituency, currently representing the BRS Party (Bharat Rashtra Samithi). I am writing to bring to your attention a matter that concerns the unauthorized and wrongful use of my image on flexes that are being displayed in public spaces in Gadwal town.

It has come to my notice that certain individuals have intentionally placed pictures of mine on flexes associated with the Congress Party, despite the fact that I was the election under the banner of the BRS Party. This act is not only misleading but also an attempt to confuse and mislead the public regarding my current political affiliation. As you are aware, I have been a member of the BRS Party since my election, and I request that immediate action be taken to investigate and stop such misleading representations. These actions are intended to cause confusion and disrupt the harmony within the constituency, which is not in the best interest of the public. This acts are damaging my personal reputation as well as their statements likely to cause cheating of my Constituency people.

Further I submit that these acts promoting enemity between two groups in my constituency.

I kindly request your immediate intervention in the matter, including the removal of the flexes and any further action necessary to prevent such incidents from occurring. I also urge you to investigate the individuals behind this act and take appropriate legal action if found guilty.

Thank you for your attention to this matter. I trust that you will take swift and appropriate action in accordance with the law.

Yours sincerely,

Received on 11-02-2025 at 21:15hrs
As you are conversant of the matter, registering a case u/s 323(3), 192-, 318(3), 318(4) BNS and take up investigation.

(B. Krishna Mohan Reddy)
MLA, Gadwal Constituency
BRS Party
(9492966611)

ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు తో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు

పార్చర్లలో ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి26(ప్రభాత ఉదయం) మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ధరూర్ మండలం పార్చర్ల గ్రామంలోని శివాలయంలో బుధవారం శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రాలు.. భాజాభజంత్రీల నడుమ ఆది దంపతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శివపార్వతుల ఉత్సవమూర్తులను పూలరథంపై ప్రతిష్ఠించి గ్రామంలో ఊరేగించారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణోత్సవాని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు మధుసూదన్ బాబు, పటేల్ శ్రీనివాసులు, పార్చర్ల ఆంజనేయులు, చిన్నపాడు ఆంజనేయులు, చింతరేవుల సురేష్, సీసల వెంకట్రాంరెడ్డి, లతీపురం వెంకట్రాంరెడ్డి, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పార్చర్ల అంజి , సురేష్, ఆనంద్, ఈశ్వర్, తిమ్మప్ప, ఆంజనేయులు, బాడేన్న, ఎద్దుల ఆంజనేయులు, లజ్జల సౌరన్న, నాయిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ సరిత.. భక్తులకు భోజనం వడ్డిస్తున్న సరిత

స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

రాజేంద్రనగర్,ఫిబ్రవరి 26(ప్రభాత ఉదయం) ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు.మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని బుధవారం నార్సింగి మున్సిపాలిటీలోని మంచిరేవుల శ్రీ వీరభద్ర మచిలేశ్వర స్వామిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ దంపతులు దర్శించుకుని శివాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ... స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అర్చకుల చే ప్రత్యేక పూజలు నిర్వహించారు.భగవంతుడి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మహాశివరాత్రి పవిత్రమైన మహిమాన్వితదినమని పేర్కొన్నారు. శివుని కృపతో అందరూ ఆయురారోగ్యాలతో,శాంతి,సమృద్ధితో ఉండాలని ఆకాంక్షించారు.ఉపవాసాలు,జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఆయన శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించారు.

మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608